నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి

# జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో ఏపి ఎంసెట్-2018 నిర్వహణ

## జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి విసి ప్రొ.రామకృష్ణారావు

కాకినాడ, మేజర్‌న్యూస్ :అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏపి ఎంసెట్-2018 పరీక్షా నిర్వహణను జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయము, కాకినాడ వరుసగా నాల్గవ సారి, రెండవసారి కంప్యూటర్ ఆధారిత (ఆన్‌లైన్) పద్దతిలో నిర్వహిస్తున్నట్లు జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి ఉపకులపతి & ఏపి ఎంసెట్-2018 ఛైర్మన్ ప్రొ.ఎస్. రామకృష్ణారావు తెలియజేశారు. ఏపి ఎంసెట్-2018కు సంబంధించి ఇంజనీరింగ్ పరీక్షను ఏప్రియల్ 22నుండి 24వ తేదీ వరకు, అగ్రికల్చర్ & మెడికల్ పరీక్షను ఏప్రియల్ 25వ తేదీ ఉదయం 10గం॥ల నుండి 1గం॥ వరకు, మధ్యాహ్నం 2.30గం॥ల నుండి 5.30 గం॥ల వరకు నిర్వహిస్తామన్నారు. ఇప్పటివరకు ఇంజనీరింగ్ విభాగంలో 1,98,112 మంది, అగ్రికల్చర్ & మెడికల్ విభాగంలో 75,550 మంది, రెండు విభాగాలకు 1094మంది, మొత్తంగా 2,74,756 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆర్&డి డైరెక్టర్ & ఏపి ఎంసెట్-2018 కన్వీనర్ ప్రొ.సి.హెచ్.సాయిబాబు తెలిపారు. ఏప్రియల్ 16వ తేదీ వరకు అపరాధ రుసుం రూ.5000/-, ఏప్రియల్ 21వ తేదీ వరకు రూ.10000/- అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. హాల్‌టిక్కెట్‌లను ఈనెల 18వ తేదీ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని, ఆన్‌లైన్ దరఖాస్తులో విద్యార్థి ఎంపిక చేసుకున్న మూడు రీజనల్ సెంటర్లలో ఒక రీజనల్ సెంటర్‌లోని పరీక్షా కేంద్రాన్ని దాదాపుగా అందరికీ కేటాయించడం జరిగిందని, అతి కొద్ది మందికి మాత్రం వారు ఎంపిక చేసుకున్న రీజనల్ సెంటర్లకు బదులుగా విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా సమీపంలోగల రీజనల్ సెంటర్‌లో పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఎంసెట్ ఫలితాలకు సంబంధించి ఎంసెట్ మార్కుల నుండి 75శాతం వెయిటేజీ, ఇంటర్ మార్కుల నుండి 25శాతం వెయిటేజీ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంటర్ వెయిటేజీకి సంబంధించి ఇంటర్ మార్కులను ఇంటర్మీడియట్ బోర్డు నుండి తీసుకోవడం జరుగుతుందని, ఇంటర్మీడియట్ బోర్డు విద్యార్థులు కాకుండా ఇతర బోర్డుల విద్యార్థులు సుమారుగా 11వేల మంది ఉన్నారని, వీరికి హాల్‌టికెట్‌తో పాటు డిక్లరేషన్ ఫారంను కూడా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఈనెల 27వ తేదీ లోగా వీరు డిక్లరేషన్




ఫారంతో పాటు ఇంటర్ మార్కుల జాబితాను ఎంసెట్ కార్యాలయానికి పోస్టు ద్వారా గాని, ఎంసెట్ మెయిల్ ఐడి ద్వారా గాని పంపించాలని కన్వీనర్ సూచించారు. స్క్రైబ్ (సహాయకుని)కు సంబంధించి ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో సంబంధిత విద్యార్థి సరైన ధృవపత్రాలతో ఈనెల 17వ తేదీలోగా ఎంసెట్ కార్యాలయానికి వచ్చి అనుమతి పొందాలని కన్వీనర్ స్పష్టం చేశారు. ఉర్దూ అనువాదం కావాలనుకునే వారికి కర్నూలులో మాత్రమే పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాన్ని, పరీక్షా తేదీను మరియు సమయమును విద్యార్థులకు హాల్‌టికెట్‌లో తెలియజేయటం జరుగుతుందని, విద్యార్థికి హాల్‌టికెట్‌లో ఏ తేదీన ఏ స్లాట్ కేటాయించారో ఆ రోజునే పరీక్షకు హాజరు కావాలని, కేటాయిం చిన రోజున కేటాయించిన సమయంలో పరీక్షకు హాజరుకాకుంటే ఆ విద్యార్థిని పరీక్షకు గైర్హాజరైనట్లుగా పరిగణిస్తామన్నారు.

ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించడం ద్వారా పారదర్శకంగాను మరియు త్వరితగతిన ర్యాంకులు కేటాయించడం జరుగుతుందని, ఆన్‌లైన్ విధానంలో తన జవాబును ఎన్నిసార్లయినా మార్చుకునేందుకు అవకాశం ఉంటుందని, ఆన్‌లైన్ పద్ధతిపై విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విద్యార్థులు కంప్యూటర్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, వెబ్‌సైట్‌లో పొందుపర్చిన మాక్ టెస్ట్‌ల ద్వారా కూడా సన్నద్ధత కావచ్చునన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఎంసెట్ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల ప్రశ్నాపత్రాలు కష్టంగాను, సులభంగాను ఉన్నాయని ఒకరితోనొకరు పోల్చుకుని ఆందోళన చెందనవసరం లేదని, నిర్దేశించిన నిబంధనల ప్రకారం సాధారణీకరణ (నార్మలైజేషన్) పద్ధతిలో గత ఏడాది మాదిరిగానే ప్రశ్నాపత్రాలు మూల్యాంకనం చేయడం జరుగుతుందని కన్వీనర్ స్పష్టం చేశారు. విద్యార్థి తనకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని ముందు రోజు వెళ్లి పరిశీలించుకోవాల్సిందిగా కన్వీనర్ సూచించారు. పరీక్షా కేంద్రానికి గంట ముందే హాజరు కావాలని, పరీక్షా హాలులోకి విద్యార్థి యొక్క హాల్‌టికెట్, ఎంసెట్ దరఖాస్తు, ఎస్సీ, ఎస్టీలు అయితే కుల ధృవీకరణ పత్రం తీసుకురావాలన్నారు. కాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్‌లు, స్మార్ట్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని, విద్యార్థి మెహందీ, గోరింటాకు, టాటూలు వేసుకోరాదని, ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థిని పరీక్షా హాలులోకి అనుమతించబోమని తెలిపారు. ఇంజనీరింగ్ పరీక్షకు సంబంధించి ఒక్కో సెషన్‌కు సుమారుగా 34000మంది పరీక్షకు హాజరవుతారని, అగ్రికల్చర్ & మెడికల్ పరీక్షకు సంబంధించి ఒక్కో సెషన్‌కు సుమారుగా 38000మంది పరీక్షకు హాజరవుతారన్నారు. ఈ ప్రవేశ పరీక్ష శ్రీకాకుళం, రాజాం, టెక్కలి, విజయనగరం, బొబ్బిలి, విశాఖపట్నం సిటీ, ఆనందపురం, గాజువాక, అనకాపల్లి, కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం, విజయవాడ, మైలవరం, కంచికచర్ల, మచిలీపట్నం, గుడ్ల వల్లేరు, గుంటూరు, నరసారావుపేట, బాపట్ల, ఒంగోలు, మార్కాపురం, చీరాల, నెల్లూరు, కావలి, గూడూరు, చిత్తూరు, పుత్తూరు, తిరుపతి, మదనపల్లి, కడప, ప్రొద్దుటూరు, రాజంపేట, అనంతపురం, గుత్తి, హిందూపూర్, పుట్టపర్తి, కర్నూలు, నంద్యాల అలాగే హైదరాబాద్‌లో ఎల్బీ నగర్, నాచారం, సికింద్రాబాద్‌లలో ఎంపిక చేసిన కేంద్రాలలో జరుగుతుందన్నారు. ఏపి ఎంసెట్-2018కు సంబంధించి సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 0884-2340535, 0884-2356255 ఫోన్ నెంబర్ల ద్వారా గాని, ఈమెయిల్ ఐడి ఖఞాము ఎషె18ఏస్త్రము అక్రీ.ఎకీఏ ద్వారా గాని సంప్రదించాలని ఆయన సూచించారు.